స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 43 | గురువారం, 2 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 43 | THURSDAY, JULY 2, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఆధునిక సాంతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ పిలుపు
- ఏపిలో విద్యా సంస్కరణలు భేష్
- లోకేశ్‌ను అభినందించిన రాష్ట్రపతి

2

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై
# చర్చకు సిద్ధం



### తేదీ, సమయం చెబితే రావడానికి రెడీ..

- వైఫల్యాలను నిరూపించకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్
- తెలంగాణను పదేపదే కించపరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే.. విమర్శలా?
- కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారని వ్యాఖ్య

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోం దని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ. 3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా దిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన మిగతా 2లో..



## ఆదాయ పెంపుపై
# దృష్టి పెట్టండి

### ఎగవేతలు, మోసాలు అరికట్టేందుకు 'చేజింగ్ సెల్'

- పెండింగ్ ప్రాజెక్టులు, పనుల పూర్తికి శాఖలవారీ బడ్జెట్
- ఆదాయ సమీకరణలో అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని (పన్నులు, ఇతర రాబడులను) వంద శాతం వసూలు చేయడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీలు ఆదాయ వనరులను పెంచుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆదాయ సమీకరణపై బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్ఆర్‌డీ)లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలంటే నిధుల సమీకరణే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మిగతా 2లో..

## రాజకీయ జన్మనిచ్చిన నేలకు కృతజ్ఞతగా..

- సీఎం రేవంత్‌రెడ్డి రెండు దశాబ్దాల ప్రజా ప్రస్థానం
- 4న మిడ్జిల్‌లో కృతజ్ఞతా వందన సభ
- తొలిసారి జెడ్పీటీసీ సభ్యుడిగా గెలిపించిన ప్రజలకు ఆత్మీయ విందు

2

# కాంట్రాక్టు ఉద్యోగులకు 1నే జీతాలు!



### రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల హర్షం
- రాష్ట్రంలో 4.98 లక్షల మంది ఒప్పంద ఉద్యోగులు
- విభాగాధిపతుల సమన్వయ లోపంతో జాప్యం
- 1వ తేదీనే ఇవ్వాలని జూన్ 15న సర్కారు ఉత్తర్వులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో ఒప్పంద ఉద్యోగులు ఖుషీ అవుతున్నారు! ఇప్పటిదాకా 13-14 తేదీల్లో.. లేదంటే నెల, రెండు నెలలకో పడే జీతం డబ్బులు, ఈసారి ఒకటో తేదీనే ఖాతాలో పడ్డాయి. ఇక నుంచి ఒకటో తారీఖునే పడనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు ఆర్థిక శాఖ బుధవారం ఉద్యోగుల జీతాలను విడుదల చేసింది. తెలంగాణ ఏర్పడ్డాక ఒప్పంద ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందడం ఇదే మొదటిసారి. దీంతో ఇది కలా.. నిజమా? అని ఒప్పంద ఉద్యోగులు సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు. రాష్ట్రంలో 4.98 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. మెజారిటీ శాఖల్లో పనిచేసే ఒప్పంద ఉద్యోగులకు మిగతా 2లో..

# భారత్‌లోకి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సేవలు



- అనలాగ్‌తో మేఘా ఇంజనీరింగ్ జాయింట్ వెంచర్
- వచ్చే 3-4 ఏళ్లలో రూ.4,750 కోట్ల పెట్టుబడులు
- ట్రాఫిక్ నిర్వహణకు ఏఐని వాడండి
- మేఘా ఎండీ, అనలాగ్ సీఈవోతో భేటీలో సీఎం
- హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను రేవంత్ రెడ్డికి తెలిపిన రెండు సంస్థల ప్రతినిధులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. భారత్‌లోకి తొలిసారిగా ఫిజికల్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం అబుదాబీ కేంద్రంగా ఉన్న టెక్నాలజీ సంస్థ 'అనలాగ్'తో కలిసి ఎంఈఐఎల్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో.. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణా రెడ్డి, అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈవో అలెక్స్ కిప్‌మన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన తదుపరి తరం ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలు, హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. సెన్సర్లు, రోబోటిక్స్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించడం, సిగ్నళ్లను స్వయంచాలకంగా నియంత్రించడం, నీటి లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని మిగతా 2లో..



# ఫస్ట్ టైమ్..

### రోగికి ఒకేసారి 5అవయవాల మార్పిడి

- 36 గంటలపాటు ఏకబిగిన శస్త్రచికిత్స
- ఉస్మానియా ఆస్పత్రి వైద్యుల ఘనత
- ఇది ప్రభుత్వ ఆస్పత్రిలో దేశంలోనే ప్రథమం
- వైద్యులను అభినందించిన ప్రధాని మోదీ, సీఎం రేవంత్, మంత్రి దామోదర

హైదరాబాద్, జులై 1 (వార్త వేదిక సూర్య):

దేశంలో కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిన తర్వాత అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు పెరిగాయి. సాధారణంగా ఒకసారి ఒకరోగి శరీరంలోని ఒక అవయవాన్ని మార్చే చికిత్సలు చేస్తుంటారు. కానీ, ఒకేసారి ఐదు అవయవాలు విజయవంతంగా మార్చితే.. అందుకు అవిశ్రాంతంగా 36 గంటలపాటు శస్త్రచికిత్స కొనసాగిస్తే.. అది కూడా ఒక ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహిస్తే.. అది కచ్చితంగా సరికొత్త రికార్డే అవుతుంది. అత్యంత క్లిష్టమైన, అరుదైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వైద్యులు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకే రోగికి ఒకేసారి ఐదు అవయవ మార్పిడిలు చేయడం దేశంలో ఇదే మొదటిసారి మిగతా 2లో..

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

- తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీకి శంకుస్థాపన
- అందుబాటులో నైపుణ్యం కలిగిన మానవ వనరు
- హీరో సంస్థ ఏపీకి రావడానికి ప్రత్యేక కృషి చేశా
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి
- టూవీలర్ రంగంలో సరికొత్త విప్లవం
- రాష్ట్రంలో తొలుత రూ.750 కోట్ల రూపాయ పెట్టుబడి
- హీరో మోటోకార్ప్ సంస్థ చైర్మన్ పవన్ ముంజాల్

తిరుపతి, జులై1 (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడు గమ్యస్థానంగా తీర్చిదిద్దు తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో పరిశ్రమలః5 అను వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయా, నైపుణ్యం కలిగిన మానవ వనరుఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. హీరో సంస్థ తిరుపతికి రావడానికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, మరో రాష్ట్రానికి వెళ్లాల్సిన సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కొత్త తరం బ్యాటరీ ఆధారిత వాహనా తయారీ డా తిరుపతిలోని హీరో ప్లాంట్‌లోనే జరగనుందని వెలః2డించారు. ఆంధప్రదేశ్ యువత ప్రతిభావంతులః93, ప్రపంచ స్థాయి సాంతికతను అందిపుచ్చుకునే సామర్థ్యం వారికి ఉందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా ఇంజినీరింగ్ చదువుకున్న విద్యార్థుఉన్న రాష్ట్రం ఆంధప్రదేశ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతా, పోర్టు, రోడ్లు, రైల్వే అనుసంధానం, విద్యుత్, నీటి వనరుపరిశ్రమలః5 ఎంతో అనుంగా ఉన్నాయని చెప్పారు. త్వరలో దుగ్గరాజుపట్నం పోర్టు, నాగు లైన్ల రైల్వే మార్గాలను అందుబాటులోకి రావడంతో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం ఇస్తుందని తెలిపారు. రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యమని, ఇప్పటి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడుఆకర్షించామని వెల్లడించారు. వీటి ద్వారా సుమారు 10 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఒకసారి ఎంఓయూ కుదిరిన మిగతా 2లో..



## ప్రకృతితో కూడిన అభివృద్దే శాశ్వతం

- రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి
- అటవీ సంపద, సాంప్రదాయాల కలబోతగా నిర్మాణం
- వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్

2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం 2 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 43
Follow:

## ఆదాయ పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

గనుల శాఖల వంటి కీలక రాబడి విభాగాల్లో ఎక్కడా ఆదాయ లీకే జీలు లేకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదాయ సమీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక 'చేజింగ్ సెల్'ను ఏర్పాటు చేయాలన్నారు. ఊహాజనితంగా కాకుండా, వాస్తవికత ఆధా రంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని సీ ఎం చెప్పారు. ప్రాజెక్టుల వారీగా నిధుల కేటా యింపుల్లో భూసేకరణకు మొదటి ప్రాధాన్య మివ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను 'ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ)' ప్రక్రియకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. నిధుల సమీకరణ, రాబడి పెంపు విషయంలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని, ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు.

## రాజకీయ జన్మనిచ్చిన నేలకు కృతజ్ఞతగా..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తనకు రాజకీయంగా జన్మనిచ్చిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రుణం తీర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ప్రజాప్రతినిధిగా తన తొలి అడుగుకు అండగా నిలిచిన ఆ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలపాలని నిర్ణయించారు. జడ్పీటీసీ సభ్యుడి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు సాగిన తన రాజకీయ ప్రయాణాన్ని 2006 జూలై 4న మిడ్జిల్ నుంచే ప్రారంభించారు. తన రాజకీయ జీవితంలో 20 ఏళ్ల మైలురాయిని పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈ జూలై 4న ఆయన మిడ్జిల్‌లో భారీ 'కృతజ్ఞత సభ' నిర్వహించనున్నారు. మిడ్జిల్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుగా ప్రసిద్ధ ఊరుకొండ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారు. ఆ తర్వాత తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నేతలు, ఆనాటి పెద్దలతో కలిసి మధ్యాహ్నం ఆత్మీయ విందు (భోజనం) ఆరగిస్తూ ముచ్చటించనున్నారు. మిడ్జిల్ సమీపంలో ఆనాటి రాజకీయ నేత గోపాల్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. చివరగా మిడ్జిల్‌లో భారీ ఎత్తున ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తొలి గెలుపునిచ్చిన నేలపై నుంచి ప్రజలకు నమస్కరిస్తూ, కృతజ్ఞతలు చెప్పబోతున్న ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలోనే ఒక ప్రత్యేకమైన, భావోద్వేగ ఘట్టంగా నిలవనుంది.

## ఆధునిక సాంతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు
- ఎపిలో విద్యా సంస్కరణలు భేష్
- లోకేశ్‌ను అభినందించిన రాష్ట్రపతి

అనంతపురం, (వార్త వేదిక సూర్య):

ఏఐ, డేటా సైన్స్ వంటి సాంతికతను విద్యారుల్దలు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ ంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌ పది ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులఃకు పట్టాప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలతో వర్సిటీలోకి విద్యార్థుఅడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థుతయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మ విశ్వాసంతో ముందుళ్లాలఃని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరా లను అధిరోహించ్చారు. వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థు ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 ల్యః సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోశ్ మాట్లాడారు. వే మంది విద్యార్థు.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాసాధించిన ప్రతిఒక్కరికీ అభినందనతెలిపారు. భవిష్యత్తు కల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

**ఎపిలో విద్యా సంస్కరణలు భేష్**

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. విద్యాశాఖ మంత్రిగా దేశానికే ఆదర్శం గా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న లోకేశ్‌ను రాష్ట్రపతి అభినం దించారు. ఈ సంస్కరణలు కొనసాగాలని సూచించారు.

# భారత్‌లోకి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సేవలు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు గ్రీన్ కారిడార్ కల్పించడం వంటివి సాధ్యమవుతాయని సీఎంకు తెలిపారు. కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న అవకాశాలను ఆయనకు వివరించగా.. రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగించాలని సీఎం వారికి సూచించారు. నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్లనూ ఒకే వ్యవస్థలో అనుసంధానం చేసి, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా స్వయంచాలకంగా పనిచేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను సైతం పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా సాంకేతికతను ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈవో, హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీ బి.అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెరి సగం భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్ కోసం రానున్న మూడు నుంచి నాలుగేళ్లలో 30 కోట్ల డాలర్ల నుంచి 50 కోట్ల డాలర్ల (సుమారు రూ.2,850 కోట్ల నుంచి రూ.4,750 కోట్లు) వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి చెప్పారు. ఫిజికల్ ఇంటెలిజెన్స్‌లో.. యంత్రాలు కేవలం ప్రోగ్రామింగ్‌పై ఆధారపడకుండా, పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించడం, సముచిత నిర్ణయాలు తీసుకోవడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్, సెక్యూరిటీ వంటి కీలకమైన సమస్యలను పరిష్కరించేందుకు ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విద్యుత్ గ్రిడ్ సామర్థ్యం పెంపుతో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో ఈ సొల్యూషన్స్‌ను వినియోగిస్తున్నామని.. వచ్చే మూడు నెలల్లో వీటిని వాణిజ్యపరంగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామని కృష్ణా రెడ్డి చెప్పారు. ఇక.. భారత అవసరాలకు తగ్గట్టుగా ఈ జాయింట్ వెంచర్ ప్రత్యేకంగా టెక్నాలజీ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేయనుందని అనలాగ్ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ వెల్లడించారు. అంతర్జాతీయ భాగస్వామితో కలిసి ఎలక్ట్రిక్ కార్ల తయారీ అవకాశాలను ఎంఈఐఎల్ పరిశీలిస్తోందని కృష్ణా రెడ్డి తెలిపారు. గ్రూప్‌నకు చెందిన ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఇప్పటికే ఎలక్ట్రిక్ బస్సుల తయారీలో కీలకంగా ఉందని, అయితే ఈవీ కార్ల తయారీ మాత్రం బీవైడీతో కాదని ఆయన పేర్కొన్నారు. మూడు నెలల్లో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అలాగే సెల్, బ్యాటరీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారు.

# నేడు కేబినేట్ భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

# ఒప్పంద ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు

(మొదటి పేజీ తరువాయి)

జూలై 1నే ఖాతాల్లో వేతనాలు పడ్డాయి. వాస్తవానికి కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులకు రెండుమూడు రకాలుగా వేతనాలుంటాయి. ఒకటి.. నేరుగా సర్కారే చెల్లించడం, రెండోది.. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా చెల్లించడం! ఈ రెండు పద్ధతుల్లోనూ వేతనాలు ఎప్పుడూ ఆలస్యమే అవుతుంటాయి. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కింద ప్రభుత్వ శాఖల్లో పనిజేసే ఒప్పంద ఉద్యోగులకు రెండు, మూడు నెలలు గడిస్తే తప్ప వేతనాలు రావు! దీంతో వారు తరచూ ఆందోళనలు చేస్తున్నారు. దీనికి చెక్ పెట్టాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. గత నెల 15న ఓ సర్క్యులర్ జారీ చేసింది. ప్రభుత్వ శాఖల్లో పనిజేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రతినెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని అందులో పేర్కొంది. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల విభాగాధిపతులకు సూచించింది. దీనికి మెజారిటీ శాఖల విభాగాఽధిపతులు స్పందించారు. తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు. మునిసిపాలిటీ, అటవీశాఖ, మహిళాశిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిజేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం జూలై 1న వేతనాలు పడలేదని సమాచారం. కాగా సకాలంలో స్పందించని విభాగాధిపతులపై ప్రభుత్వం సీరియస్ అయినట్లు తెలిసింది. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఒప్పంద ఉద్యోగులకు వేతనాలు ఆలస్యం కాకుండా చూసే బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒప్పంద ఉద్యోగులకు జీతాల చెల్లింపులో ఆలస్యం కారణంగా వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సీఎంవో పేర్కొంది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, హానరోరియం ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి కూడా ప్రతి నెల జీతాలు ఆలస్యం లేకుండా అందించాలని ఇటీవలే అధికారులను ఆదేశించారని తెలిపింది. సీఎం ఆదేశాల అమలులో భాగంగా ఆర్థికశాఖ ఇటీవల అన్ని శాఖలు, విభాగాలకు సర్క్యులర్ జారీ చేసినట్లు సీఎం కార్యాలయం వెల్లడించింది. జీతాల చెల్లింపుల వివరాలపై ముఖ్యమంత్రి బుధవారం ఆర్థిక శాఖ అధికారులను ఆరా తీశారు. ఈ నెల బిల్లులు అందిన అన్ని విభాగాల ఉద్యోగులకు బుధవారం జీతాలు జమ చేసినట్లు ఆర్థికశాఖ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఆ ప్రాజెక్టు విజయవంతంగా అమచేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌ను 2028 డిసెంబర్‌లోగా ప్రారంభించేలా చర్యకొనసాగుతున్నాయని, అమరావతిలో వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటింగ్ తయారీకి సంబంధించిన కార్యకలాపాప్రారంభం కానున్నాయని తెలిపారు. హీరో సంస్థ మహిళా పోలీసులఃకు 63 వాహనాఅందించడం అభినందనీయ మని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే 'పీ4' కార్యక్రమంలో హీరో సంస్థ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తూ, పరిశ్రమ ఉన్న ప్రాంతంలో సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక సీఈవోను నియమించాలఃని సూచించారు. మానవ వనరు అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి కీలఃమని, లఃలాది మంది యువతను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే తన ల్యఃమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రంలో తొలుత రూ.750 కోట్ల పెట్టుబడి**

భారతదేశ టూ వీరంగంలో తిరుపతి ంద్రంగా సరికొత్త విప్లవం రాబోతోంది. దేశీయ మోటార్ సైకిల్ మార్కెట్లో 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు మొదటి స్థానంలో కొనసాగుతున్న ప్రముఖ సంస్థ 'హీరో మోటోకార్ప్', ఆంధ్రప్రదేశ్‌లో తన వ్యాపారాన్ని భారీగా విస్తరించడానికి సిద్ధమైంది. తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ చైర్మన్ పవన్ ముంజాల్ ఏపీలో రాబోయే ప్రాజెక్టులఃకు సంబంధించిన కీలః వివరావెలః2డించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొత 750 కోట్ల రూపాయ పెట్టుబడి పెట్టబోతున్నామన్నారు. తర్వాత రాబోయే మూడు నుంచి ఐదేళ్ల కాంలో ఈ పెట్టుబడుఏకంగా 3,200 కోట్ల రూపాయలఃకు పెంచనున్నట్లు పవన్ ముంజాల్ ప్రకటించారు. వాహనా తయారీ రంగంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలఃమైన పాత్ర పోషించబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ వ్యాప్తంగా హీరో సంస్థకు ఉన్న ఆరు తయారీ పరిశ్రమ కంటే తిరుపతిలో ఏర్పాటు కాబోతున్న ఈ సరికొత్త పరిశ్రమ పరిమాణంలోనూ, ఉత్పత్తిలోనూ అన్నింటికంటే అతిపెద్దది కాబోతుండటం విశేషం. ఈ భారీ పరిశ్రమ స్థాపన ద్వారా స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ దాదాపు 4,000 మందికి ఉద్యోగ అవకాశాకల్పించబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎనలేనిదని కొనియాడిన ముంజాల్, చంద్రబాబు నాయుడు ఆశయమైన 'స్వర్ణాంధ్ర' సాధన విజన్‌లో హీరో సంస్థ డా భాగస్వామి కాబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమ స్థాపనతో పాటు సామాజిక బాధ్యతలోనూ హీరో సంస్థ ముందుంటుందని ఆయన చాటిచెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మహిళా పోలీసు రక్షణ, విధు నిర్వహణ కోసం తమ సంస్థకు చెందిన అత్యాధునిక 'వీడా' (÷తిటజీ) ఎల్టిక్ర్ వాహనా(ఇ÷) అందించనున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలఃకు చెందిన ప్రతిభావంతులైన ఉత్తమ విద్యార్థుప్రోత్సహించేందుకు తమ సంస్థ తరఫున ప్రత్యేక స్కాప్‌అందజేస్తామని పవన్ ముంజాల్ హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా అటు పారిశ్రామికంగా, ఇటు సామాజికంగా ఏపీ అభివృద్ధిలో హీరో మోటోకార్ప్ కీలః భాగస్వామి కానుంది.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలపై ఆయన స్పందించారు. బీఆరఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014'15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆరఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురింపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్యం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్ధాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్ధాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా? ప్రెస్‌క్లబ్‌లోనా? జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? విరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. వి తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా' అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. బిఆరఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఫస్ట్ టైమ్..

(మొదటి పేజీ తరువాయి)

అని వైద్యులు తెలిపారు. ఇంతటి ఘనత సాధించిన ఉస్మానియా వైద్య బృందానికి జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా దేశం నలుమూలల నుంచి ప్రసంశలు అందాయి. జాతీయ అవయవాలు, కణజాల మార్పిడి సంస్థ (ఎన్ఓటీటీవో) డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం తన అధికారిక ట్విటర్ ఖాతాలో ఉస్మానియా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించింది. ఫ్యామిలియల్ అడెనోమాటస్ పాలిపోసిస్ (ఎఫ్ఏపీ) సమస్య ఉన్న రోగికి భారత ప్రభుత్వ ఆస్పత్రుల్లో మల్టీ విసెరల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స నిర్వహించటం ఇదే మొదటిసారి అని పేర్కొంది. సిరిసిల్ల జిల్లాకు చెందిన 30 ఏళ్ల యువ ఇంజినీర్ శ్రీశైలం గౌడ్ ఫ్యామిలియల్ అడెనోమాటస్ పాలిపోసిస్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో పాటు పెద్దపేగు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గతంలో ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో పెద్దపేగును పూర్తిగా, చిన్న పేగులో 60 శాతాన్ని తొలగించారు. తర్వాత అతను తీవ్ర పోషకాహార లోపంతో బరువు తగ్గడం, కడుపునొప్పితో బాధపడుతూ ఆరు నెలల క్రితం ఉస్మానియా ఆస్పత్రిని ఆశ్రయించాడు. ఆహారాన్ని జీర్ణం చేసుకునే శక్తిని అతని జీర్ణవ్యవస్థ పూర్తిగా కోల్పోయింది. అతడి కడుపు, డ్యుయోడినం, ప్యాంక్రియాస్, చిన్నపేగు, పెద్దపేగు పూర్తిగా చెడిపోయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో అవయవ మార్పిడి ఒక్కటే ఆఖరి మార్గమని తేల్చారు. అదే సమయంలో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బ్రెయిన్ డెడ్ అయిన ఒక మహిళారోగి కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు రావడంతో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సకు పూనుకున్నారు. దాత శరీరం నుంచి జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఐదు అవయవాలు జీర్ణాశయం, డ్యుయోడినం, ప్యాంక్రియాస్, చిన్నపేగు, కుడివైపు పెద్ద పేగులను ఒకే క్లస్టర్‌గా సేకరించారు. (ఇదే దాత ఇచ్చిన కళ్లు, చర్మం, కాలేయం, మూత్రపిండాలతో మరో నలుగురికి కూడా పునర్జన్మ లభించింది). జూన్ 29 నుంచి 30 సాయంత్రం వరకు ఏకధాటిగా 36 గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించి, ఆ అవయవాలను శ్రీశైలం గౌడ్‌కు విజయవంతంగా అమర్చారు. ఈ చికిత్స కోసం అంతర్జాతీయ వైద్య నిపుణుల సలహాలు స్వీకరించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం అధిపతి, చీఫ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జర్ డాక్టర్ సీహెచ్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందం ఈ చికిత్సను నిర్వహించింది. ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్ పర్యవేక్షణలో గ్యాస్ట్రో ఎంటరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, అనస్థీషియా, క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన సిబ్బంది షిఫ్టులవారీగా రాత్రింబవళ్లు శ్రమించారు. రోగిని 36 గంటలపాటు అనస్థీషియా స్థితిలో ఉంచి బీపీ, పల్స్ పడిపోకుండా కాపాడటం అద్భుతమని వైద్యులు చెబుతున్నారు. అరుదైన చికిత్సతో చరిత్ర సృష్టించిన ఉస్మానియా వైద్య లను ప్రధాని మోదీ అభినందించారు. అలుపెరుగని కృషితో ఉస్మానియా వైద్యులు అద్భుతం చేశారని ప్రశంసించారు. వైద్య బృందం సాధించిన విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యా రోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే తొలిసారి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ వైద్య రంగ ప్రతిష్ఠను మరింత పెంచిందని అన్నారు. రెండున్నరేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులతోపాటు మొత్తం 15 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు మంత్రి దామోదర తెలిపారు. కాగా, మంత్రి మంగళవారం నిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జలుబు, జ్వరం ఉండడంతో డాక్టర్ల సూచన మేరకు నిమ్స్‌లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని మంత్రి కార్యాలయం తెలిపింది.

## ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

అమరావతి, జులై 1 (వార్త వేదిక సూర్య):

'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావ రణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కా పాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్త గా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగం గా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణా లకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యత ను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చ దనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లా సానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవా సాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వార సత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చ ని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియో జకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించా ను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధు నిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సవిపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పా ర్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంద"న్నారు.

Follow:
గురువారం
02, జులై 2026
సంపుటి : 2 సంచిక : 43
www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
https://epaper.vaarthavedikasurya.com







## జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి, వార్తా వేదిక సూర్య**

మండల కేంద్రంలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య మాట్లాడుతూ గ్రామాల్లో 24 గంటలు పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి శ్రీకర్ దంపతులు మండలంలోని గ్రామీణ వైద్యులను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కసిర బోయిన బాలయ్య, గ్రామీణ వైద్యులు ఆకుల దేవయ్య, ఆంజనేయులు, రవి, ఎల్లేష్, దుర్గయ్య, శివయ్య, సత్యనారాయణ, స్వామి, కృష్ణ, యూసుఫ్ ,శేఖర్ ,మహేష్, బాలచంద్రం, లక్ష్మయ్య ,కృష్ణ, నరేష్, కృష్ణ, కరుణాకర్, జివిలికపల్లి మహేష్ పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**నాగర్ కర్నూల్ జులై 1(వార్తా వేదిక సూర్య ) :**



నవాబ్ పెట్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అధ్యర్యంలో నవాబ్పేట్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటీ రామచంద్రయ్య చేతులు మీదుగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు

మొత్తం లబ్ధిదారులు: 39మంది

మొత్తం విలువ రూ 39లక్షల 4,524వేల తులసిరాం నాయక్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు

కార్యక్రమంలో తహసిల్దార్ సిద్దోటం సర్పంచ్ మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ మండల అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్,రవి,శాంతయ్య, నర్సింలు స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు...

## ప్రతి ఓటరికి ఎస్ఐఆర్ పత్రాలు చేరాలి -- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గణేష్ నగర్లో బీఎల్వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎస్ఐఆర్ పత్రాలు తప్పనిసరిగా అందేలా బీఎల్వోలు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పత్రాల పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ఫారాన్ని పూర్తిగా నింపి తమ పరిధిలోని బీఎల్వోకు తప్పనిసరిగా అందజేయాలని కోరారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందేందుకు ఈ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, అందువల్ల ప్రతి ఓటరు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించాలనిపిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు బస శ్రీనివాస్ నేత కార్యకర్తలు, బీఎల్వోలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**తుర్కపల్లి జూలై 1 వార్తా వేదిక సూర్య**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన పఠాన్ హుస్సేన్ ఖాన్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు పఠాన్ హుస్సేన్ ఖాన్ అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద నుండి సుమారు 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిందితుడు గతంలో కూడా గంజాయి కేసులో నిందితుగా ఉండడమే కాకుండా సుమారు 15 రోజుల క్రితం మాదాపురం గ్రామంలో ఓ స్వీట్ హౌస్ లో పనిచేసే వ్యక్తిపై దాడి చేసిన కేసులో కూడా నిందితుడిగా ఉన్నట్లు గుర్తించారు .ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడు ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరపరచగా న్యాయస్థానం అతనికి రిమాండ్ విధించిందని తెలిపారు. అంతేకాకుండా సదరు వ్యక్తిపై తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో హిస్టరీ షీట్ కూడా ఉందని అన్నారు యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి విక్రయించే వారిపై తాగే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలను ఉల్లంఘించి నేరాలను పునరావృతం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠినంగా వ్యవహరించి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

## ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పావని రమేష్‌గౌడ్



**చౌటుప్పల్ జూలై 1 వార్తా వేదిక సూర్య**



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 10వ, 13వ, వార్డుల్లో దివిస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్లను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు దేప రమ్య రాజు, బత్తుల వాణి విప్లవ్, పాక చిరంజీవి, చింతల సాయిలు, ఊడుగు రమేష్, కో ఆప్షన్ మెంబెర్స్, పస్తం గంగరాములు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు సుర్కంటి బాలకృష్ణారెడ్డి, 10 వ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసచారి, చింతల మహేందర్ పూసుకురి మహేష్, ఎండి ఆజాం, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.,

## పాలమూరులో ప్రశాంతంగా ముగిసిన విద్యా వాలంటీర్ల స్క్రీనింగ్ టెస్ట్



**నాగర్ కర్నూల్ జులై 1 (వార్తా వేదిక సూర్య)**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తన సొంత నిధులతో విద్యా వాలంటీర్లను నియమించేందుకు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ స్థానిక మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో ప్రశాంతంగా ముగిసింది.ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, విద్యార్థులకు ఎలా చదవాలో మార్గనిర్దేశం చేయడానికి విద్యా వాలంటీర్లను నియమించడం గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలనే ఎమ్మెల్యే గారి సంకల్పం ప్రత్యేకమని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే తన సొంత నిధులతో విద్యా వాలంటీర్ల నియామకాన్ని చేపట్టడం విద్యా రంగానికి ఎంతో ఉపయోగకరమని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకుడు గుండా మనోహర్ అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 100 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకానికి సంబంధించి నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ పరీక్షకు నియోజకవర్గం నలుమూలల నుంచి నిరుద్యోగ యువత ఉత్సాహంగా హాజరై, మొత్తం 430 మంది పరీక్ష రాసినట్లు వెల్లడించారు.గత విద్యాసంవత్సరంలో నియోజకవర్గంలోని 33 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించిన ఎమ్మెల్యే ఆ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఫలితాలు సాధించడంతో ఈ విద్యాసంవత్సరం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాలంటీర్లను నియమించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం విద్యా వ్యవస్థ బలోపేతానికి దోహదం చేయడంతో పాటు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమానమైన విద్యావకాశాలు కల్పించడంలో కీలకంగా మారనుంది. ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షా ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంపై నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ ఇన్‌చార్జ్ నిజలింగప్ప , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు ఘన సన్మానం..



## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఎస్. అమరేందర్‌కు ఘన సత్కారం

**రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :**

డాక్టర్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ నియోజ కవర్గంలోని పలు ఆసుపత్రుల్లో వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆరాంఘర్ చౌరస్తా సమీపంలోని రామయ్య హాస్పిటల్‌లో చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. అమరేందర్‌ను రంగారెడ్డి జిల్లా టీడీపీ నాయకుడు ఎన్. వెంకటేష్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. అమరేందర్ మాట్లాడుతూ, వైద్య వృత్తిలో కొనసాగుతూ బాధితులకు సేవలందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించడంతోనే ఈ స్థాయికి చేరుకుని వైద్య రంగంలో సేవలందించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జులై 1(వార్తా వేదిక సూర్య)**

దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం దమగ్నాపూర్ గ్రామంలో అంగన్ వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యెనుగొండలో పేదల సొంత ఇంటి కల సాకారం

### ప్రథమ మేయర్ గుమ్మల మమత చెతుల మీదుగా నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

**నాగర్ కర్నూల్ జులై 1 (వార్తా వేదిక సూర్య )**



మహబూబ్ నగర్ జిల్లాలోని యెనుగొండలో నూతన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు కాలే కృష్ణవేణి మరియు కె.మాన్యం గృహ ప్రవేశ మహోత్సవం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ప్రథమ పౌరురాలు మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ విచ్చేసి, తమ చేతుల మీదుగా నూతన గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడంలో భాగస్వాములైనందుకు వారు ఆనందం వ్యక్తం చేస్తూ,కృష్ణవేణి మరియు మాన్యం కుటుంబ సభ్యుల గృహస్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో మేయర్ తో పాటు, 6వ వార్డు నాయకులు అనుపాటి రామస్వామి, 2వ వార్డు నాయకులు పెద్ద గొల్ల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీతో సంతోషం

### మదనపురం మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 106 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.

**నాగర్ కర్నూల్ జులై 1 (వార్తా వేదిక సూర్య ) :**



మదనపురం మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో కాలినడకతో వచ్చే106 మంది విద్యార్థిని,విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు, విద్యతోనే తలరాతలను మారుస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని తమ తల్లిదండ్రులతో పాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం

**సికింద్రాబాద్, జూలై 01(వార్త వేదిక సూర్య)**



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ యువకులు తీగుళ్ళ కిషోర్ గౌడ్ పాల్గొని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ...నేడు పచ్చ నోటుకు అమ్ముడుపోయి ఓటేస్తే.. రేపొద్దున కచ్చరోడ్డుపైనే ప్రయాణం చేయాలి.. ఆలోచించి ఓటు వేయూ, అభివృద్ధికి కి ఓటు వేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, సిలం సాయి, పాక సాయి, యాద క్రాంతి, కలిం, బాబా, ముజఫర్, ఇమ్రాన్, సుమలత, సుజాత, గీత, మానస, నందిత తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
02, జులై 2026
సంపుటి : 2 సంచిక : 43
Follow:

# ముచ్చింతల నుండి ఎర్నాల వరకు బ్రిడ్జి నిర్మాణానికి 40 కోట్లు

**వడ్డేమాన్ మెయిన్ రోడ్డు నుండి దమగ్నాపూర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 14 కోట్లు మంజూరు**

**చిన్న చింతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.**



నాగర్ కర్నూల్ జులై 1 (వార్తా వేదిక సూర్య ) :

చిన్న చింతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.అయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.ముఖ్యంగా హెల్త్, ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ను ప్రయారిటీ గా తీసుకొని పని చేస్తున్నామన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం దేవరకద్ర నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ ను నిర్మించలేకపోయింది. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశాం. మంగళవారం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అవుతున్న ఎర్రగట్టు ప్రాంతాన్ని పరిశీలించాను,పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, వచ్చే అకాడమిక్ ఇయర్ నాటికి స్కూల్ నిర్మాణం పూర్తయి, పాఠశాల కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. త్వరలో పల్లమర్రి, ఎర్నాల వద్ద 46 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ శంకుస్థాపన చేయబోతున్నామని అన్నారు కౌకుంట్ల మండలం ముచ్చింతల నుండి చిన్న చింతకుంట మండలం ఎర్నాల (ఫర్దిపూర్) గేట్ వరకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 40 కోట్లు, దానితోపాటు వడ్డేమాన్ మెయిన్ రోడ్డు నుండి ఇంటిగ్రేటెడ్ స్కూల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 14 కోట్లు మంజూరు చేస్తూ నిన్న రాత్రి ప్రభుత్వం జీవో జారీ చేసింది.ప్రజలు ఎవరు కోరుకోకున్నా, ప్రజల అవసరాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాం. బ్రిడ్జ్ మంజూరు చేయడంతో పాటు డబుల్ రోడ్డు నిర్మాణానికి జీవో జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారికి ధన్యవాదాలు. మనందరి ఇలవేల్పు కురుమూర్తి స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి బ్యాక్ సైడ్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వైద్యం పరంగా పూర్తిగా వెనుకబడిపోయింది, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తకోట, దేవరకద్ర లలో హాస్పిటల్స్ ను నిర్మించలేకపోయింది. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం వాటి పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయి. మరియు చిన్న చింతకుంట పేరూరు ప్రభుత్వ ఆసుపత్రులను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు డెవలప్ చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించాం. ఇరిగేషన్ పరంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కోయిల్ సాగర్ పుడిక తీత పనులు కూడా చేయలేకపోయింది, మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోయిల్ సాగర్ లైనింగ్ పనులు మరియు పూడికతీత పనులకు 46 కోట్లు మంజూరు చేసింది, త్వరలో పనులు మొదలవుతాయి. 10 ఏళ్ళు బిఆర్ఎస్ అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టును ఏర్పాటు చేయలేకపోయింది, ముఖ్యమంత్రితో చర్చించి, దేవరకద్ర కు కోర్ట్ తీసుకువచ్చాము, రేపు కోర్ట్ ప్రారంభమవుతుంది. దేవరకద్ర మండల పరిధిలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి గ్రామాల వద్ద దాదాపు 416 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటు దానికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రితో చర్చించారు, దాదాపు ఈ ప్రాజెక్టుకు సంబంధించి రక్షణ శాఖ అధికారులు పిలిమినారి ఎంక్వయిరీ పూర్తి చేశారు.

బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ మన ప్రాంతానికి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి మరియు రక్షణ శాఖ మంత్రివర్యులకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయింది. పదేళ్లు పాలించి, రాష్ట్రాన్ని దివాలా తీయించి.. మళ్లీ అధికారంలోకి వస్తామని బిఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారు. 20 ఏళ్లయిన బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు, బిఆర్ఎస్ ముగిసిన అధ్యయనం. 2034 వరకు రాష్ట్రంలో మేమే అధికారంలో ఉంటాం, 2034 వరకు ఇక్కడ నేనే ఎమ్మెల్యేగా ఉంటా, వచ్చే ఎన్నికల్లో పాలమూరు జిల్లాలో 14 కు 14 స్థానాలు గెలుచుకుంటాం ఇప్పటికైనా పగటి కలలు కనడం బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సేవా కార్యక్రమాలతో ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సితారామ్ ధూళిపాల, కుంభగల్ల ధనరాజు జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ మణికొండ, నెక్నంపూర్ సీనియర్ నాయకులు సితారామ్ ధూళిపాల, కుంభగల్ల ధనరాజు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలతో ప్రారంభమైన వేడుకలు అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ, పురవీధి కూడళ్లలో ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మణికొండ, నెక్నంపూర్ ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.



## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్**

సికింద్రాబాద్, జూలై 01 (వార్త వేదిక సూర్య)

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని బిఎల్ఓ అఖిల తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.

## ప్రేమావతి పేటలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ముత్తు యాదవ్ సూచన**

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :




రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రేమావతి పేట్ గ్రామంలోని జై భీమ్--జై రామ్ సంఘంలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ హాజరై, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా మోసాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని తెలిపారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ రెడ్డి, జై భీమ్--జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, ఉపేందర్, లేవి రాజ్, చంద్రశేఖర్, సుమన్, జనార్ధన్, నాని, అనిల్, రాము, సునీల్, గౌతమ్, నవీన్, రాజు, సుదర్శన్, జి. డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల వ్యర్థజలాలతో నరకయాతన





**- అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

**- శాశ్వత పరిష్కారం చూపాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉప్కమూరి విజయకుమార్ డిమాండ్**

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై నెలకొన్న డ్రైనేజీ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అధికారులు చెప్పుకున్నప్పటికీ, వాస్తవానికి పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటికీ డ్రైనేజీ నీరు రోడ్డుపై కాల్వలా ప్రవహిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. దీంతో ప్రభుత్వ నిధులు ప్రజలకు ఉపయోగపడకుండా వృథా అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మైలార్‌దేవ్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న రవి ఫుడ్స్, విజయ్ ఆయిల్ మిల్, రామ్ చరణ్ ఆయిల్ మిల్, పప్పు మిల్లులు, బిస్కెట్ తయారీ సంస్థలు తదితర పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థజలాలు, కెమికల్ మిశ్రమాలు డ్రైనేజీలోకి చేరుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా డ్రైనేజీ వ్యవస్థ తరచూ మూసుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి పొంగిపొర్లుతోంది. రహదారి మొత్తం మురుగునీటితో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ నుంచి వెలువడుతున్న భరించలేని దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు, దోమల బెడద, అంటువ్యాధుల భయంతో జీవనం సాగిస్తున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి మురుగునీరు రహదారులపై ప్రవహిస్తూ ప్రమాదాలకు కారణమవుతోంది. పారిశుద్ధ్య కార్మికులు తరచూ డ్రైనేజీలను శుభ్రపరిచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలు మళ్లీ డ్రైనేజీని మూసివేస్తున్నాయి. దీంతో అధికారులు చేపడుతున్న చర్యలు తాత్కాలిక. పరిష్కారాలకే పరిమితమ వుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూల సమస్యపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రతిరోజూ ఇదే మార్గంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు సంచరిస్తు న్నప్పటికీ ఈ సమస్యను పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని స్థానికులు అంటున్నారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో సంబంధిత అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని పేర్కొంటున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థజలాలను శుద్ధి చేయకుండా డ్రైనేజీల్లోకి వదలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల యాజమాన్యాలు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఓల్డ్ కర్నూల్ రోడ్డును కాలుష్య రహితంగా మార్చి ప్రజలకు ఉపశమనం కల్పించాలని తెలుగుదేశం పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నాయకుడు ఉప్కమూరి విజయకుమార్ డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కంటే ఏ పరిశ్రమ కూడా గొప్పది కాదని, ఇకపై కూడా సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఆలయ నూతన ఈవో కు ఘన సన్మానం



**బిఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్**

కుత్బుల్లాపూర్, జూలై 01 (వార్త వేదిక సూర్య):

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ఈవో గా బాధ్యతలు చేపట్టిన సతీష్ నీ బుధవారం బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జై హిందు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. గతంలో ఈవోగా బాధ్యతలు నిర్వహించిన కృష్ణమాచార్యులు ఆలయ అభివృద్ధి కోసం చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఆలయ అభివృద్ధి కోసం తీసుకునే ప్రతి నిర్ణయానికి తన మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ లు నరేందర్ రెడ్డి, సుధాకర్ రావు, నాయకులు. నరసింహారెడ్డి, రాయి విగ్నేష్, వేణు గౌడ్, మైలారం రాజు, సునీత, బత్తిని కళ్యాణ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు -- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు -- పట్టాలు వెంటనే ఇవ్వాలి

**: రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా**

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :




పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, టి. రామకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని విమర్శించారు. సొంత ఇంటి కలతో వేలాది నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పాలకులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భూమిలేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులకు అప్పగించాలని, ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలి. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను తక్షణమే పంపిణీ చేయాలి. పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి. పేదల గృహ హక్కును ప్రభుత్వం రాజ్యాంగబద్ధ బాధ్యతగా అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, రియాజ్, కె. చందు యాదవ్, నర్రగిరి, ఎన్. మల్లేష్, జె. ఆనంద్ గౌడ్, కె. లక్ష్మి, జె. విజయానంద్ గౌడ్, సుధాకర్, సయ్యద్ ఖాజా, గిలకరాజు, నరేష్ నాయక్, జి. సత్యం, జె. సదానంద్ గౌడ్, శంకరయ్య, కె. ఖాసీం, తుపాకుల రాములు, ఎస్. కొండలయ్య, జెట్టి శ్రీనివాస్, బి. నారాయణ, గంగారం తదితరులు పాల్గొన్నారు.




## ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలి

### ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, జూలై 01 (వార్త వేదిక సూర్య) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, పోశెట్టిగౌడ్, నవీన్ రెడ్డి, శ్రీధర్, తోట ప్రవీణ్, త్రినాథ్, సురభి రమేష్ రావు, సంతోష్ బిరాదర్, శేఖర్, రామరాజు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

### ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సూ రివిజన్ లో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్

కూకట్ పల్లి, జూలై 01 (వార్త వేదిక సూర్య) :



ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఆర్ పి కాలనీ జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వాసుదేవ్ బి ఎల్ ఓ శైలజ తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం వరికుప్పల వాసుదేవ్ మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజా స్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ట్రాఫిక్ భద్రతపై ప్రత్యేక తనిఖీలు

### - డీసీపీ రాహుల్ హెగ్డే ఆదేశాలతో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :



విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ డీసీపీ ట్రాఫిక్-××× రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సి. హెచ్. రాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు, ఏఎస్ఐలతో కలిసి రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీస్ బ్రిలియంట్ హై స్కూల్, కాకతీయ ఈ-టెక్నో స్కూల్, పయనీర్ కాన్సెప్ట్ స్కూల్, సోలిటైర్ గ్లోబల్ స్కూల్ (దుర్గానగర్), ఆదిత్య హై స్కూల్, శ్రీ సాయి మోడల్ స్కూల్, విశ్వనాథ్ గ్రామర్ స్కూల్, ఎస్. హెచ్. హై స్కూల్, శ్రీ గాయత్రి టెక్నో స్కూల్‌లను సందర్శించి పాఠశాల బస్సుల డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ (ఆర్‌సీ), ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు తదితర వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో నిర్దేశిత పార్కింగ్ స్థలాల లభ్యత, విద్యార్థులు బస్సుల్లో ఎక్కే, దిగే ప్రదేశాలు పాఠశాల ఆవరణలోనే ఉన్నాయా లేదా బయట ఉన్నాయా అనే అంశాలను తనిఖీ చేశారు. రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు, వాటి పనితీరు, పాఠశాల ప్రారంభం మరియు ముగింపు సమయంలో ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలను పాఠశాల సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ సి. హెచ్. రాజు మాట్లాడుతూ విద్యార్థుల రవాణా భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, అన్ని ప్రైవేట్ పాఠశాలలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలి



### - సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పార్లమెంట్‌లో చట్టపరమైన రక్షణకు కృషి చేయాలి

### - చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి తపస్ వినతిపత్రం

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి, 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి శాశ్వత మినహాయింపు కల్పించేలా పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన, విధానపరమైన రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం తీవ్ర ఆందోళన, అభద్రతాభావం, మానసిక వేదనలో ఉన్నారని తెలిపారు. 2010 ఆగస్టు 23న నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) టెట్‌ను కనీస అర్హతగా ప్రకటిస్తూ జారీ చేసిన నోటిఫికేషన్, అలాగే 2026 మే 29న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, సర్వీస్ ప్రయోజనాలపై అనేక సందేహాలు, భయాలు నెలకొన్నాయని పేర్కొన్నారు.

విద్యా నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలు సాధారణంగా అమల్లోకి వచ్చిన తేదీ నుంచే వర్తిస్తా యని, అప్పటికే చట్టబద్ధంగా జరిగిన నియామకాలకు కొత్త అర్హతలను గత తేదీ నుంచి వర్తింపజేయడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు, సమానత్వ హక్కులకు విరుద్ధమని స్పష్టం చేశారు. 2010కు ముందు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లో ఉంచిన నిబంధనల మేరకు ఉపాధ్యాయులు నియమితులయ్యారని, వారు దశాబ్దాలుగా విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందిస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యతేనని, అయితే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా విధానపరమైన, చట్టపరమైన పరిష్కారాలను అందించే అధికారం పార్లమెంట్, కేంద్ర ప్రభుత్వానికి ఉందని తపస్ నాయకులు పేర్కొన్నారు. అందువల్ల 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక చట్టపరమైన రక్షణ కల్పించాలని ఎంపీని కోరారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించి, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తపస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు వి. రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. పెంటయ్య, రాష్ట్ర సంఘటన కార్యదర్శి కె. హనుమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. మహేష్, శ్రీహరి కృష్ణ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, వినోద్, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, సరూర్‌నగర్ మండల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బాలాపూర్ బాధ్యులు ప్రసాద్ రావు, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహణ.. నారాయణ స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా



### - ప్రైవేట్ పాఠశాలల వ్యాపార ధోరణిపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

### - జీఓ 91 ఉల్లంఘనపై మండల విద్యాధికారికి ఫిర్యాదు చర్యలు లేకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ జోన్ కేంద్రంలోని నారాయణ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు బుధవారం భారీ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, బ్యాడ్జీలు తదితర విద్యా సామగ్రిని విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాఠశాల అనుమతిని వెంటనే రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీఓ 91 ప్రకారం ఏ పాఠశాల కూడా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు లేదా ఇతర వస్తువులను విక్రయించకూడదని స్పష్టం చేసినప్పటికీ, కార్పొరేట్ పాఠశాలలు ఆ నిబంధనలను బేఖాతరు చేస్తున్నా యని విమర్శించారు. విద్యార్థుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు విద్యా సామగ్రిని విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం [illegible] ని ఆరోపించారు. శంషాబాద్ మండల ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలో విక్రయిస్తున్న పుస్తకాలు, ఇతర వస్తువులను గుర్తించి వాటిని మండల విద్యాధికారి కార్యాలయానికి అప్పగించినట్లు తెలిపారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చేశాయని ప్రణయ్ మండిపడ్డారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్న ప్రభుత్వ నిబంధనలను కూడా చాలా పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ ఘటనపై మండల విద్యాధికారి తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపట్టి అవసరమైతే జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరిం చింది. శంషాబాద్ మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను పరిశీలించి, ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా విద్యా సామగ్రి విక్రయిస్తే వాటిపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల నాయకులు ప్రసాద్, సాయి, తరుణ్, చందు, వెంకట్, తనిస్క్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీపై అపోహలు వీడాలి.. లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి

### - డాక్టర్స్ డే సందర్భంగా -- వైద్యులకు ఘన సన్మానం

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :



క్షయవ్యాధి (టీబీ) పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స ప్రారంభిస్తే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్యులు తెలిపారు. టీబీ అనేది గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధి. రెండు వారాలకు పైగా దగ్గు, తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, జ్వరం, అలసట, ఛాతి నొప్పి, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ద్వారా ఉచితంగా పరీక్షలు, మందులు, చికిత్స అందిస్తోందని తెలిపారు. మందులను వైద్యుల సూచన మేరకు పూర్తిగా వాడితే టీబీ పూర్తిగా నయమవుతుందని, మధ్యలో మందులు ఆపివేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.

ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవగాహన పెంచుకుని, టీబీ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని వైద్యులు పిలుపునిచ్చారు. అవసరమైతే ని-క్షయ్ హెల్ప్‌లైన్ 1800-11-6666 (టోల్ ఫ్రీ) ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను కొనియాడుతూ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. నిఖిల్ (మెడికల్ ఆఫీసర్), డా. హుదా ఫిర్దౌస్, టీబీ బృంద సభ్యులు రహీమ్, నరేష్, మధుబాబు, నోడల్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరి, ఏఎన్ఎం ప్రేమాదేవి, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, మామిడిశెట్టి శ్రీనివాస్, ఆర్.పీ. హేమలత, ఆశా వర్కర్లు మంగ, లక్ష్మి, మణెమ్మ, రేణుక, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడుగుంతలతో భూగర్భజలాలు పెరుగుతాయి

### పాపి రెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

కూకట్ పల్లి, జూలై 01 (వార్త వేదిక సూర్య) :

ఇంకుడుగుంతల ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని రెయిన్బో పాఠశాలలో పాఠశాల కరెస్పాండంట్ విష్ణువర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను, ఏబీ ఐ డిజిటల్ స్క్రీన్ ను చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు ఆర్ భగవంత రెడ్డి, ఏ ప్రభాకర్ రెడ్డి, కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, పందు గౌడ్, జీ వసంత రెడ్డి, గోపాల్, హెచ్ రాజ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ తోపాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్లో ఘనంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి 20వ వార్షికోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జూలై 01(వార్త వేదిక సూర్య)



మోండా మార్కెట్ డివిజన్ కుమ్మరిగూడ లోని బుధవారం ఘనంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి 20వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నూతన వే బిర్జ్ కాంట ప్రారంభించిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

ఊర్కొండ, వార్తా వేదిక సూర్య : జులై 1



నాగర్ కర్నూల్ జిల్లాలోని ఊర్కొండ మండల కేంద్రంలో స్టేజ్ దగ్గర శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన నూతన వే బిర్జ్ కాంట ప్రారంభించిన నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు మండల నాయకులు వార్డు సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యులకు ఘన సత్కారం

నాగర్ కర్నూల్ జూలై 1( వార్తా వేదిక సూర్య )




జడ్చర్ల పట్టణంలోని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఫ్లై వాక్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రామిరెడ్డి, జర్నలిస్టు కడమంచి చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాల్వ రామిరెడ్డి మాట్లాడుతూ, వైద్యులు మన ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన రక్షకులు. వారి సేవలు, అంకితభావం, త్యాగం సమాజానికి అమూల్యమైనవి. ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక సందర్భంలో వైద్యుల సేవలు అత్యంత కీలకంగా ఉంటాయి. వారి నైపుణ్యం, మానవత్వం, కరుణ ఎంతోమందికి పునర్జన్మను ప్రసాదిస్తాయన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారి సేవాస్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, ప్రముఖులు, వైద్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## జూలై 4న మిడ్జిల్ మండల కేంద్రానికి ముఖ్యమంత్రి వంత్ రెడ్డి రాక

### బహిరంగ సభ ఏర్పాట్లను శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.

నాగర్ కర్నూల్ జూలై 1( వార్తా వేదిక సూర్య ) :



మిడ్జిల్ మండల కేంద్రాల్లో ముఖ్యమంత్రి బహిరంగ సభా వేదిక, పార్కింగ్, భద్రత, తాగునీరు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం 02, జూలై 2026
సంపుటి : 2 సంచిక : 43
Follow:

# రైతులందరూ కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

నల్గొండ టౌన్ జులై 1 వార్త వేదిక సూర్య



మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని ధర్వేశిపురం గుడిలో బుధవారం రోజున పూజలు నిర్వహించారు... వచ్చే రెండేళ్ల తర్వాత జరిగే ఎలక్షన్స్ లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీ తో ఘననీయమైన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని... కేసీఆర్ గారి నాయకత్వంలో సకాలంలో రైతుబంధు పడుతూ రైతులందరూ సుఖసంతోషాలతో ఉండేవారని.. బడుగు బలహీన వర్గాల వారందరి సంక్షేమం కోసం ప్రతి సామాన్యుడు కూడా చిరునవ్వుతో బ్రతికేందుకు కేసీఆర్ సర్వశక్తుల కృషి చేసే వారని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని అమ్మవారిని కోరుకుంటూ పూజలు నిర్వహించారు... పూజా కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు రావుల రేణుక బండ మధుసూదన్ రెడ్డి వెంకటేశ్వర్లు వంటల అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# అంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

## రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జులై 1 (వార్త వేదిక సూర్య):-

ప్రతి ఒక్కరూ అంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు బుధవారం చందంపేట మండలం ఉస్మాన్ కుంట గ్రామంలో నూతన నిర్మించిన అంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కేతవత్ శంకర్ నాయక్,సర్పంచ్ సత్యనారి, రామావత్ మోహన్ కృష్ణ,కేతావత్ రమేష్, లోటావత్ బీమా నాయక్, దాసు భావోజీ, ఉప సర్పంచ్ అను అతిరాం, ఫకీరా నాయక్, కేతావత్ హేము నాయక్, మంగ్య నాయక్,చందర్,లక్క,జబ్బర్, బిచ్చు, మంగతా, భాషా, జైల్ సింగ్,అరుణ్,అనిల్,తదితరులు పాలుగోన్నారు

# డాక్టర్స్ డే సందర్భంగా ఘన సన్మానం

దేవరకొండ జులై 1 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్లో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మరియు డాక్టర్ రజితరెడ్డిని ఘనంగా శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వనం మానెమ్మ అధ్యక్షత వహించగా, కార్యదర్శి సింగిశెట్టి జోష్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జోన్ చైర్పర్సన్ గాజుల ఉషారాణి చార్టర్ ప్రెసిడెంట్ ఏ దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పాల్గొని వైద్యుల సేవలను కొనియాడుతూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతి, మధుబాల, చేరుపల్లి జయలక్ష్మి, గాజుల రాజేష్, వనం బిక్షమయ్య తదితరులు పాల్గొని డాక్టర్ వేణుధర్ రెడ్డి గారికి, డాక్టర్ రజిత రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు

# ఘనంగా లంబాడి హక్కుల పోరాట సమితి 30 వ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ బ్యూరో, జులై 1 (వార్తా వేదిక సూర్య )

లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్. హెచ్.పి.ఎస్) ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రంలో క్లాక్ టవర్ దగ్గర జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తింపుచేయించేందుకు ఎల్.హెచ్.పి.ఎస్ ఎన్నో సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎల్. హెచ్.పి.ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, బి.సి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్, ఎల్ . హెచ్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హరి నాయక్, ఎల్ . హెచ్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, ఎల్ . హెచ్.పి.ఎస్ జిల్లా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు నాయక్, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు దేవి, రాయమాల్, రమేష్ నాయక్, బుజ్జి, భాగ్యమ్మ, విజయ భాయి, సంతోష్ నాయక్,దత్తు నాయక్, వినోద్ నాయక్, వంశీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

దేవరకొండ, జూలై 1 ( వార్త వేదిక సూర్య):-

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలోని రెయిన్బో ఎక్సలెన్స్ స్కూల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో "విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్, బ్యాంకు సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్స్ అఫ్ ఎక్సెలెన్స్ ) అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాఖ మేనేజర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, పట్టుదలే వారి విజయానికి మూలమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ సేవలతో పాటు విద్య, సామాజిక అభివృద్ధి మరియు యువత ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్లేపల్లి శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ సభ విజయవంతంగా ముగిసింది

# మిర్యాలగూడ పట్టణంలో నాకాబందీ తనిఖీలు

నల్గొండ టౌన్ జులై 1వార్త వేదిక సూర్య



జిల్లాలో శాంతి భద్రతకు భంగం కలిగించే వారిపై ఎలాంటి రాజీ ఉండదని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, రద్దీ ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో నాకాబందీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. తనిఖీల్లో ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సైలెన్సర్లలో మార్పులు చేసి అధిక శబ్దం చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం, సరైన వాహన పత్రాలు లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన దాదాపు 150 వాహనాలపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 40 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. అర్ధరాత్రి వరకు అనవసరంగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, బైక్ రేసింగ్‌లు, సైలెన్సర్లు మార్చి అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. అవసరమైతే వాహనాలను సీజ్ చేసి సంబంధిత చట్టాల ప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి, మట్కా, జూదం, అక్రమ మద్యం విక్రయాలు, రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలు, ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలనైనా పూర్తిగా అణచివేస్తాం. ఇకపై ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నాకాబందీలు, ప్రత్యేక తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తాం అని పేర్కొన్నారు.చట్టాన్ని ఉల్లంఘించే వారికి ఎలాంటి మినహాయింపు ఉండదు అని ఎస్పీ స్పష్టం చేశారు. పట్టణంలోని దాబాలు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, టీ స్టాళ్లు తదితర వ్యాపార సంస్థల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికే తమ వ్యాపార సంస్థలను మూసివేయాలని సూచించారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత వ్యాపారాలు నిర్వహించడం, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం కల్పించడం, చట్టవిరుద్ధ సమావేశాలకు సహకరించడం వంటి చర్యలు గుర్తిస్తే యజమానులపైనా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేసి పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఈ విస్తృత నాకాబందీ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రవి, సీఐలు నాగభూషణ్, సోమనర్సయ్య, పి.ఎన్.డి. ప్రసాద్, ఎస్ఐలు మరియు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

# ఓటరు జాబితా సవరణ తప్పులు లేకుండా చెయ్యాలి



## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

గట్టుప్పల.జులై 1వార్త వేదిక సూర్య:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలలో వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బీఎల్ఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గట్టుప్పల్ మండల కేంద్రంతో పాటు వెల్మకన్నె గ్రామంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. బీఎల్వోలు ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు ఇవ్వడం, వాటిలో వివరాల నమోదును తనిఖీ చేశారు. 2002లో ఓటరు వివరాలున్నట్లయితే ఇప్పుడు ఎన్యుమరేషన్ ఫారంలో ఎలాంటి వివరాలు నమోదు చేస్తున్నారు? లేనట్లయితే ఎలాంటి వివరాలు పొందుపరచాలో అడిగి తెలుసుకున్నారూ ఈ సందర్భంగా ఒక కుటుంబం మొత్తం ఒక పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా చూడాలని, బీఎల్వోలు ఇల్లిల్లు సందర్శించే సమయంలోనే ఫామ్ –6, 8 వెంట పేట్టుకుని వెళ్లాలని చెప్పారు. ఒక ఓటరుకు రెండుచోట్ల ఓటు నమోదు ఉన్నట్లయితే ప్రస్తుతం తనకు ఓటు ఎక్కడ ఉండాలో ఓటరే నిర్ణయించుకోవాలని, లేనట్లయితే అధికారులే రికార్డుల ఆధారంగా ఒక చోట తొలగించవచ్చని స్పష్టం చేశారు.ఎవరికీ రెండు చోట్ల ఓటు హక్కు ఉండరాదన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపిన తర్వాత ఓటరు జాబితా ప్రదర్శన, కొత్త ఓటు నమోదు, తప్పులను సరి చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని, అందువల్ల ఓటర్లు త్వరితగతిన వారి వివరాలను సమర్పించి ఎన్యూమరేషన్ ఫామ్స్ ప్రక్రియను పూర్తి చేసేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తాసీల్దార్ రాములు, ఎంపీడీఓ హిమబిందు ఉన్నారు.సర్పంచ్ నామని జగన్నాధం, ఆర్ఐ శ్రీజన్, తదితరులు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జులై 1 వార్తా వేదిక సూర్య

తెలుగు రాష్ట్రాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాలుగా మారిన మోస్ట్ వాంటెడ్ కరుడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు అత్యంత సాహసోపేతంగా అరెస్టు చేశారు. నిందితుడిని పట్టుకునే క్రమంలో అతడు ఇనుప రాడ్, కత్తితో పోలీసులపై దాడి చేయడంతో ఒక హెడ్ కానిస్టేబుల్ గాయపడగా, ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు తొలుత గాలిలో హెచ్చరిక కాల్పులు జరిపి, అనంతరం నిందితుడి కాళ్లపై కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు

జిల్లాలో గత కొంతకాలంగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో వాటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్గొండ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ యం. జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఇన్‌స్పెక్టర్ పీ.ఎన్.డి. ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు

ఈ బృందాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించి, వందలాది సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, వరుస దొంగతనాలకు పాల్పడుతున్నది కరుడుగట్టిన పాత నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ ఏ అమ్మిరాజు ముఠా అని గుర్తించారు.

ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక చోరీలకు పాల్పడినట్లు విచారణలో అంగీకరించింది.




ప్రధాన నిందితుడు శ్రీకాంత్‌పై గతంలోనే 30కి పైగా కేసులు నమోదయ్యాయి. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా 40 కి పైగా చోరీలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. అతడు దొంగిలించిన సొత్తు, ఇతర సహచర నిందితుల వివరాలు ఇంకా దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉందని తెలిపారు

ప్రధాన నిందితుడు పాల్గొన్న చోరీల కేసుల్లో మొత్తం తెలుగు రాష్ట్రాల్లో 10 నేరస్థలాల్లో వేలిముద్రలు లభ్యమయ్యాయి. వాటిలో నల్లగొండ జిల్లాలో 3, ఆంధ్రప్రదేశ్‌లో 7 నేరస్థలాల్లో అతని వేలిముద్రలను పోలీసులు గుర్తించారు.ఇందులో మొత్తం నల్లగొండ జిల్లా లో 8 కేసులలో నిందితునిగా గుర్తించడం జరిగింది

కరుడుగట్టిన ఇట్టి నిందితుడిని సమర్థవంతంగా ప్రాణాలకు తెగించి పట్టుకున్న సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శిజితేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాల్గూడ రూరల్ ఇన్స్పెక్టర్ౖ. చీ.ఐ. ప్రసాద్ ,ౖ × విజయ్ కుమార్ సిసిఎస్ సిబ్బంది ౖజం విష్ణువర్ధనగిరి, పుష్పగిరి, నాగరాజు, వహీద్ పాష, ఫయాజ్,ౖజం శివరాజ్, నరేష్, ,గులాందస్తగిరి, కమల్ కిషోర్, సాయి, జునైద్, అశ్రర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వీరికి నగదు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ప్రకటించారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయ్యాలి



గట్టుప్పల.జులై 1 వార్త వేదిక సూర్య:

విబి జి రాంజీ చట్టం ను రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్వో కు మెమోరాండం అందజేశారు. ఈవిజి రాంజీని బిల్లును నిరసిస్తూ గట్టుప్పల మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ జులై 1 నుండి విబిజి రాం జి చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది దీన్ని నిరసిస్తూ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింది . వి బీ జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది.125 రోజులు పని దినాలను ప్రచారం చేస్తున్నారు, కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నది. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇస్తారట. 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో ఉన్నది. కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలి ఫోటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు వస్తాయి లేకపోతే రావు.పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తారు . మెట్లు అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదు వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది . కూలీల పని హక్కును హరించే కొత్త చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాశీ. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుని వర్షం పడ్డట్టు అవుతుంది కనీస ఉల్కు పలుకు లేదు, పేద ప్రజలకు నష్టం కలిగించే ఈ చట్టాన్ని అమలు చేయమని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది . గతంలో ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న సర్వహక్కులను ఈ వీబీజీ రాంచి చట్టం మొత్తం మింగేసింది ఇది కనుక దేశంలో అమలు అయితే కాయ కష్టం చేసుకునేటువంటి కార్మికులు తమ హక్కులు మొత్తం పోయే ప్రమాదం ఉంది అందుకోసమే ఈ వీబీజీ రాంచి చట్టాన్ని రద్దు చేసే అంతవరకు సమరశీలమైన సంఘటితమైన పోరాటాలని గ్రామస్థాయి నుండి ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.... ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి రబ్బాని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావుల నరసింహ నాయకులు కర్నాటి వెంకటేశం పసుపుల చెన్నయ్య పెదగాని నరసింహ ఖమ్మం చిన్న యాదయ్య సిఐటియు నాయకులు కక్కునూరి రాము బొబ్బలి చంద్రయ్య అచ్చిని బీరయ్య ఖమ్మం రాములు కర్నాటి యాదయ్య నల్లవెల్లి బిక్షం మాలిగా శివ ఖమ్మం రేణుక పూలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు




# డాక్టర్ల సేవలు సమాజానికి అమూల్యం - ఏనుగు సుదర్శన్ రెడ్డి

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సత్కారం

తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 1,(వార్త వేదిక సూర్య)




జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా మేడిపల్లిలోని డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ వైద్యులను మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడుతూ సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు నిజమైన దేవుళ్లు. తమ జ్ఞానం, అంకితభావంతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రతి వైద్యుడికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు. ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివి" అని అన్నారు."వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్న ప్రతి వైద్యుడి సేవలు చిరస్మరణీయమైనవి. డాక్టర్స్ డే సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు" తెలిపారు. హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఈ సత్కారానికి ఆనందం వ్యక్తం చేస్తూ, సమాజ సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొండుపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## - ముఖ్య అతిథిగా హాజరైనా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 01 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామంలో స్వరూపిణి సింహవాహన సహిత శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు బాత్కు శ్రీనివాస్ యాదవ్, మాదిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, వంశీ యాదవ్, వీరేందర్ రెడ్డి మరియు తొండుపల్లి యువ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని శ్రీ పోచమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీబీజీ రామ్ జీ చట్టాన్ని ఉప సమరించుకోవాలి

దేవరకొండ జులై 1 (వార్త వేదిక సూర్య):-



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రామ్ జీ బిల్లు/చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ పిలుపులో భాగంగానే మండల ఆఫీస్ ముందు ధర్నా జరుగుతుంది పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉపాధి దొరకొద్దని కుట్రతో కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు నేడు 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రంగా కేటాయించాలని చట్టం చేయడం అన్యాయం అన్నారు ఇప్పటికే రాష్ట్రాలలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో డబ్బులు కేటాయించకుండా ఉంటే కేంద్రం నుంచి పైసా కూడా రాదని దానివల్ల నా నిరుపేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా దళితులు గిరిజనులు, పేదలు ఉపాధి హామీ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారని వారి పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనబడుతుందని విమర్శించారు. అదే జరిగితే సామాన్య ప్రజలు, రైతులు, పేద వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించి వి బి జి రాంజీ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున వి బి జి రామ్ జి రద్దయించే వరకు ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మూడవ చంద్రు నాయక్ కావలి కృష్ణయ్య సంఘం నాయకులు లక్ష్మయ్య దేవయ్య మెట్లు బొమ్మ ఎంకన్న గుండాల మల్లయ్య జాజాల రామలింగం సిహెచ్ సత్యనారాయణ విజయ భగవాన్ తదితరులు పాల్గొన్నారు

# పవర్లుమ్ కార్మికులందరికీ త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింప చేయాలి

## తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్

## తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నల్లగొండ బ్యూరో, జులై 1 (వార్తా వేదిక సూర్య )

అర్హత కలిగిన పవర్లూమ్ కార్మికులందరికి పొదుపు పథకంలో చేరేందుకు అవకాశం కల్పించాలని, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. బుధవారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం డెవలప్మెంట్ అధికారి. ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంగళవారం రోజున చేనేత జౌళి శాఖ కార్యాలయం నుండి ప్రకటించిన పొదుపు పథకం అర్హుల లిస్టు లో చాలామంది పేర్లు రాలేదని అన్నారు.

# లాభదాయక ప్రత్యామయ్య పంటల సాగు దృష్టి సారించాలి

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**మోత్కూరు జులై 01 (వార్తా వేదిక సూర్య ):** రైతులు సంప్రదాయ పంటల సాగుతో పాటు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పొడిచేడు గ్రామంలో రైతు వంగాల సత్యనారాయణ ఆయిల్ పామ్ తోటలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌తో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అనంతరం గ్రామ శివాలయంలో అయ్యప్ప స్వాముల కోసం డిసిసి ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సన్నిధానాన్ని, ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన పీర్ల కొట్టాన్ని ప్రారంభించారు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ,ఆయిల్ పామ్ సాగు గురించి, రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకున్నప్పటికీ, మార్కెటింగ్ సమస్యలు,నిల్వల ఇబ్బందులు, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా భవిష్యత్తులో వరి సాగు రైతులకు భారంగా మారే అవకాశం ఉందన్నారు. మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉ ందని,ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ పంటల మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా అందించే నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఆయిల్ ఫామ్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వందల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విజయవంతంగా సాగుతుందని తెలిపారు. మొక్కలను 100% పంటలకు అందజేస్తున్నామని డ్రిప్ ఇరిగేషన్ 90 శాతం సబ్సిడీతో పాటు పోలీస్ నాలుగేళ్ల పాటు ఎకరాకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. పక్కనే ఉన్న వలిగొండ మండలంలో ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం అందుబాటులో ఉందని రైతులు విక్రయించుకోవచ్చని అన్నారు. మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. అంతర పంటల సాగు ద్వారా ప్రారంభంలో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని 4 సంవత్సరాలనుంచి సుమారు 25 సంవత్సరాలుగా పాటు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుకు నీటి వసతి సాగు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ, జిల్లా ఉద్యానవన అధికారి హేమలత, ఎంపీడీవో బాలాజీ, మండల మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దేమాన్ కీర్తి, హర్టి కల్చర్ ఆఫీసర్ కవిత ఆయిల్ ఫీడ్ ఆఫీసర్ మమత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యనూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్థానిక సర్పంచ్ జిట్టా సైదులు డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, గుండగోని రామచంద్రుగౌడ్ , మండల కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# బడి అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలి







**రామన్నపేట (వార్త వేదిక సూర్య ) జులై 1 :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు డైరీలు, భోజనం ప్లేట్స్ స్టేషనరీ తదితర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు సి.యచ్ రాజన్ బాబు మాట్లాడుతూ.. స్వంత ఊరి మనకారం తో , బెస్ట్ సేవా సోసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య హైస్కూల్, ప్రైమరిస్కూల్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.వీరి సేవలను గుర్తించి ప్రభుత్వం నుండి గొల్డ్ మెడల్ పొందిన ఈశ్వరయ్య సేవలు మరువలేనివని, దాతలసహకారాలతోనే గ్రామాలలో గల స్కూల్స్ కూడ కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా ఉతీర్ణత సాదిస్తున్నాయని, ఇలాగే దాతలు ముందు కొచ్చి సహకరిస్తే ఉతీర్ణత శాతం మెరుగు పడుతదని కోనియాడారు. బెస్ట్ సేవా సొసైటీ ఫౌండర్ బుక్కా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు రాజకుయాల జోలికి పోకుండా శ్రద్దగా చదువుకోవాలని, ప్రభుత్వం చాల ఖర్చు చేసి నాణ్యతమైన విద్య అందించాలనే ఉద్దేశం తో డ్రెస్సులు , బుక్స్ , బోజన వసతి కల్పించు చున్నదని దానికి తోడు సేవా సంస్థలు సహకరాలు పొందాలని కోరారు.

# యాదాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డు లో స్థానికులకు అవకాశం కల్పించాలి

**- టీటీడీ తరహాలో ఆగమ సలహా మండలి,**
**స్థానిక సలహా మండలి ఏర్పాటు చేయాలి**
**- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**
**రచ్చ శ్రీనివాస్**

**యాదగిరిగుట్ట జులై 01 (వార్త వేదిక సూర్య)** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకంలో స్థానిక భక్తులకు తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధిలో స్థానిక ప్రజలు, భక్తులు, ఆధ్యాత్మికవేత్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, స్థానికతను నిర్ణయించేటప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన భక్తులకు కూడా సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్మకర్తల మండలి ఆలయ పరిపాలన, భక్తులకు అందించే సేవలు, వసతి సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం నియమించిన మండలిలో పారిశ్రామికవేత్తలు, ఆర్థికంగా బలమైన వ్యక్తులకు ప్రాధాన్యం లభించినప్పటికీ, ఆగమశాస్త్రం, ఆలయ సంప్రదాయాలు, నిత్య కైంకర్యాలు, విశేష ఉ త్సవాలపై అనుభవం ఉన్న ఆధ్యాత్మిక నిపుణులకు తగిన స్థానం కల్పించలేదని అన్నారు. ఈ అంశాన్ని తాము రాజకీయాలకు అతీతంగా, దేవస్థానం అభివృద్ధి మరియు భక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తావిస్తున్నామని రచ్చ శ్రీనివాస్ స్పష్టం చేశారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానాల తరహాలో యాదాద్రి దేవస్థానంలో కూడా ప్రత్యేక ఆగమ సలహా మండలి మరియు స్థానిక సలహా మండలి ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మండళ్ల ద్వారా ఆలయ ఆగమ సంప్రదాయాల పరిరక్షణ, స్థానిక భక్తుల సూచనలకు ప్రాధాన్యం, పార దర్శక పరిపాలన, దేవస్థానం సమగ్ర అభివృద్ధి మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. యాదాద్రి ఆలయం తెలంగా ణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. అలాం టి పవిత్ర దేవస్థానం నిర్వహణలో స్థానిక భక్తు లు, ఆధ్యాత్మిక నిపుణులకు తగిన గౌరవం, ప్రా



తినిధ్యం కల్పించడం అవసరం అని అన్నారు .

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నకిరేకంటి మొగులయ్య

**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ), జులై 1:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తనను నియమించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు కు నకిరేకంటి మొగులయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేసారు. తన యొక్క నియమాకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి మరియు జిల్లా ఇన్చార్జి హృదయ్ ప్రతాప్ కి అదే విధంగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి , కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేసారు. తన పై పూర్తి నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించినందుకు తన వంతు కృషిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో ముందుకు తీసుకుపోయేందుకు ఒక సైనికుడిలా పని చేస్తానన్నారు. తను గతంలో బిజెపి జిల్లా కార్యదర్శి గాను,జిల్లా ఉ పాధ్యక్షుడిగాను,జిల్లా ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని,అదేవిధంగా నకరేకల్ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన సందర్భంగా నల్లగొండ జిల్లా మరియు నకరికల్లు నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు,జిల్లా పదాధికారులు, పై స్థాయి నాయకులందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.



# రక్త కొరత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, జులై 01 ( వార్త వేదిక సూర్య ):** రక్త కొరత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాతృదేవోభవ పితృదేవోభవ కోస్తా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కురిమేటి నవీన్ కోరారు. బుధవారం హైదరాబాద్ లోని టి.ఎక్స్ హాస్పిటల్ లో మధు శ్రీ అనే పేషెంట్ కు రక్తహీనత వల్ల బి పాజిటివ్ రక్తం అవసరం ఉండగా తనకు సమాచారం రాగానే వెంటనే అక్కడికి వెళ్లి 44వ,సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రక్త కొరత లేని కారణంగా అనేక మంది అనేకమంది మరణిస్తున్నారని, అలాంటి సమయంలో తమ సంస్థ ద్వారా రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు.



# వీబీజీ-రామ్‌జీ విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

**రామన్నపేట, వార్తా వేదిక సూర్య జులై 1:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన వీబీజీ-రామ్‌జీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో రామన్నపేట మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మండల కేంద్రంతో పాటు మునిపంపుల, కొమ్మాయిగూడెం, వెల్లంకి, ఇస్కిళ్ళ, నేర్నెముల గ్రామాల్లో జరిగాయి. స్థానిక శుభాష్ సెంటర్ లో జరిగిన నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చర్యలు చేపడుతోందని విమర్శించారు. వీబీజీ-రామ్‌జీ విధానం అమలుతో ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు అనేక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, పనిదినాలు తగ్గిపోవడంతో పాటు వేతనాల చెల్లింపుల్లో జాప్యం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు, కార్మిక సంఘాలు కలిసి ప్రతిఘటి స్తాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వీబీజీ-రామ్‌జీ విధానాన్ని ఉపసంహరించుకొని,ఉ పాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, పనిదినాలను పెంచి, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉ



పేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు,జంపాల అండాలు,మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్,గొరిగే సోములు, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు,ఆవనగంటి నగేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంతేపాక శివ కుమార్,నీల అయిలయ్య, మేడబోయిన శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి జితేంద ర్, నాగటి ఉపేందర్, శానాగొండ రాము, ఆవనగంటి స్వామి, పాలెం అంజయ్య, జోగుల ధనలక్ష్మి, గుణగంటి మల్లేశం, బాణాల నవీన్ రెడ్డి, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికి నిరంతర కృషి

**- ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి....**

**యాదగిరిగుట్ట జులై 01(వార్త వేదిక సూర్య) :** రైతుల అభ్యున్నతికి నిరంతరం పిఎసిఎస్ ల ద్వారా కృషి చేస్తున్నామని ఉ మ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పిఎసిఎస్ ఆవరణలో పశువులకు దాణా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులు మంచి నాణ్యతతో కూడిన పాలను పెద్ద ఎత్తున ఇచ్చేందుకు ఫీడ్ బజార్ ను ప్రారంభించామని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట పిఎసిఎస్ కేంద్రం ఆధ్వర్యంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, రైతులకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ఆదుకున్నామని అన్నారు. యాదగిరిగుట్ట పిఎస్సిఎస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని దానికి రైతులు తమ వంతు సహకారం అందించి పిఎసిఎస్ లో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు పెండింగ్లో ఉ న్న నిధులను ప్రభుత్వం తక్షణమే అందించాలని కోరారు. యాప్ ద్వారా బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, యాప్ పద్ధతిని తొలగించి నేరుగా యూరియా, విత్తనాలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫీడ్ బజార్లో వివిధ రకాల పశువుల దాణాను రైతులకు ప్రదర్శించారు. పశువులకు అనేక రకాల దాణాలను అందించేందుకు 50 కిలోల బస్తాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాగార్జున స్కూల్ లో ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే




**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 1 :** రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు డాక్టర్స్ గా సెతాస్కోప్ ధరించి తోటి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ. నకిరేకంటి మాట్లాడుతూ సమాజంలో డాక్టర్స్ పాత్ర గొప్పది. విలువైన ప్రాణాలను తమ వృత్తి నైపుణ్యంతో కాపాడి పునర్జన్మ అందించే అవకాశం కేవలం డాక్టర్ కు మాత్రమే ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అక్రమ్,సంతోష,లక్ష్మి దేవి,నరసింహ,జ్యోత్స్న,పూజ,లిబు ఒలికల్,తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం జులై 2, 2026
సంపుటి : 2, సంచిక : 43
Follow:




# కొండాపురం మదర్ డెయిరీ చైర్మన్‌గా రెండోసారి కొప్పుల వెంకటరెడ్డి ఏకగ్రీవం

**- నూతన పాలకవర్గంలో 8 మంది డైరెక్టర్ల నియామకం**

**- పాడి రైతులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్**



**మోటకొండూరు, జులై 1,(వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండలం కొండాపురం గ్రామంలోని మదర్ డెయిరీ నూతన పాలకవర్గ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. డెయిరీ చైర్మన్‌గా కొప్పుల వెంకటరెడ్డి వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నాయకత్వం మరియు పనితీరుపై నమ్మకంతో గ్రామ పాడి రైతులు మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించారు. చైర్మన్ ఎంపికతో పాటు, నూతన పాలకవర్గంలో మొత్తం ఎనిమిది (8) మంది డైరెక్టర్లను కూడా పాలకవర్గం ప్రకటించింది. డైరెక్టర్ లు గా రఘుపాల్ రెడ్డి,రాజిరెడ్డి,భిక్షపతి,కిష్టయ్య,మల్లారెడ్డి,నరేష్,స్వామి,సత్తిరెడ్డి ఎన్నిక కాగా తనను వరుసగా రెండోసారి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాడి రైతులకు, మద్దతు తెలిపిన గ్రామ ప్రజలకు, మరియు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కొప్పుల వెంకటరెడ్డి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. డెయిరీ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి తన వంతుగా మరింత బాధ్యతతో కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దైవభక్తిని పెంపొందించుకోవాలి

**- ఎంపీ చామల ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, జూలై 01 (వార్తా వేదిక సూర్య):** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక దైవభక్తిని భక్తులు పెంపొందించుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు.. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం ఎంపీ ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను ఎంపీ ఎమ్మెల్యేలకు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్,లింగాల నర్సిరెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు,పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్, మహ్మద్ సమీర్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ముప్ప వెంకట్ రెడ్డి, గుండా మల్లేశం, అమనగంటి వెంకట్ రెడ్డి, పిసిసి రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, షాకీర్ కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల,బీసు శ్రీకాంత్, కారుపోతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్ గా పురుషోత్తం ఎన్నిక

**మోత్కూరు, జూలై 01 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పాలడుగు లో శ్రీరామ బాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్ గా మిడిదొడ్డి పురుషోత్తం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గునిగంటి విజయ, ముక్కెర్ల మహేష్ లతోపాటు మరి కొంతమందిని ఎన్నుకున్నట్లు నూతన చైర్మన్ బుధవారం ఒక ప్రకటనలో పురుషోత్తం తెలిపారు.








# నూతన పెన్షన్ల కోసం వేలాది మంది నిరీక్షణ

- జూన్ 2న పంపిణీ చేస్తామని హామీ...
- నెల గడిచినా అమలు కాని ప్రకటన
- యాదాద్రి భువనగిరిలో కొత్త దరఖాస్తుదారుల్లో పెరుగుతున్న ఆందోళన

**రామన్నపేట జూలై 1(వార్తా వేదిక సూర్య)**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆసరా పెన్షన్లను జూన్ 2 నుంచి మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు అమలు కాకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది మంది అర్హులు ఎదురుచూపుల్లోనే మిగిలిపోయారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర వర్గాలకు కొత్త పెన్షన్లు అందకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా వివిధ కేటగిరీల కింద మొత్తం 97,102 మంది లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి ఆసరా పింఛన్లు పొందుతున్నారు. వీరిలో వితంతువులు 36,119 మంది, వృద్ధాప్య పెన్షనర్లు 35,738 మంది, దివ్యాంగులు 12,512 మంది, గీత కార్మికులు 5,594 మంది, చేనేత కార్మికులు 3,025 మంది, ఒంటరి మహిళలు 2,476 మంది, డయాలసిస్ రోగులు 2,222 మంది, బీడీ కార్మికులు 915 మంది, బోధకాలు వ్యాధిగ్రస్థులు 500 మంది ఉన్నారు.గత ఏడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం గ్రామసభలు, క్షేత్రస్థాయి పరిశీలనలు, అర్హతల ధృవీకరణ చేపట్టినా కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఎన్నికల సమయంలో, ఆ తర్వాత కూడా ప్రభుత్వం పలుమార్లు కొత్త పెన్షన్లపై ప్రకటనలు చేసినా క్షేత్రస్థాయిలో అమలు కనిపించడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం జిల్లాలో ఇప్పటికే పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులకు ప్రతి నెలా ప్రభుత్వం నగదు జమ చేస్తున్నప్పటికీ, కొత్తగా అర్హులైన వారి పేర్లు జాబితాలో చేరలేదు. కుటుంబంలో ఆదాయం లేక, వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడుతున్న వారు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

## జూన్ 2 ప్రకటన అమలు ఎప్పుడు?

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ జూలై నెల ప్రారంభమైనా జిల్లాలో కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభం కాలేదు. దీంతో గ్రామాలు, మండలాల్లో దరఖాస్తుదారులు పంచాయతీ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు, ప్రజాప్రతినిధుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

## వృద్ధుల్లో పెరుగుతున్న ఆందోళన

60 సంవత్సరాలు దాటిన వృద్ధులు, భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలు ప్రభుత్వ నిర్ణయంపై ఆశలు పెట్టుకున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెన్షన్ తమ జీవనాధారమని వారు చెబుతున్నారు.

## అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు



కొత్త పెన్షన్ల జారీకి సంబంధించిన తుది ఉత్తర్వులు, లబ్ధిదారుల జాబితా, నిధుల విడుదలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. జిల్లా యంత్రాంగం కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకే పంపిణీ ప్రక్రియ చేపడతామని చెబుతోంది.

**యాదాద్రి భువనగిరి జిల్లా**

**- ఆసరా పెన్షన్ల స్థితి**

అంశం
సంఖ్య
ప్రస్తుతం పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులు
97,102
నెలవారీ వ్యయం
---
కొత్త దరఖాస్తులు
19,386
పరిశీలన పూర్తైన దరఖాస్తులు
---
పెండింగ్‌లో ఉన్న అర్హుల సంఖ్య
19,386

ప్రజల డిమాండ్జూన్ 2 హామీని వెంటనే అమలు చేయాలి. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. అర్హుల జాబితాను పారదర్శకంగా ప్రకటించాలి. కొత్త లబ్ధిదారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి.

ప్రభుత్వం ప్రకటించిన హామీలు ఎప్పుడు కార్యరూపం దాలుస్తాయనే ప్రశ్నకు సమాధానం కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వేలాది మంది అర్హులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సామాజిక భద్రతకు ఆధారమైన ఆసరా పెన్షన్లు కొత్త లబ్ధిదారులకు అందే వరకు వారి నిరీక్షణ కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# యాదాద్రి చైర్మన్‌గా మన్నే సత్యనారాయణ రెడ్డి నియామకంపై హర్షం

**- పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు**

**ఆత్మకూరు (ఎం), జూలై 01 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుంట అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి అంతర్జాతీయ ఫార్మా రంగంలో ఎన్నో విజయాలు స్వంతం చేసుకున్న పాలమూరు ముద్దుబిడ్డ , ఫార్మ దిగ్గజం , ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది . నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే గొప్ప మానవతా వాది యాదాద్రి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ఎంతో కష్టపడి ఎదిగిన వ్యక్తుల్లో ఒకరని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆయన మాలాంటి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు . ప్రత్యక్షంగా 20 వేలకు పై చిలుకు మందికి , పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప వ్యక్తి అని గతంలో రెడ్డీస్ ల్యాబ్ లో వారితో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తలుగా నియామకం అయిన అందరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు .డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి సారధ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం లెక్క యాదాద్రి దేవస్థానం కూడా అంతే స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .



# నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**మోత్కూరు, జూలై 01 (వార్త వేదిక సూర్య):** నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని రాజన్న గూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల స్వాతి మహేందర్ రెడ్డి లకు చెందిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బారాస ప్రభుత్వం రాష్ట్రంలో ఒక ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడా దిలోనే. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజ కవర్గాలకు



3500 చొప్పున ఇందిరమ్మ ఇం డ్లను మంజూరు చేసిందని తెలిపారు.రెండో విడుదల కూడా మరో 2000 ఇండ్లకు అవకాశం ఇచ్చిందన్నారు. పేదల సంక్షేమ కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా పనిచేస్తుందన్నారు.అనంతరం ఇంటి నిర్మాణం చేసుకున్న దంపతులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే సామేల్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ గోదాం కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**మోత్కూరు, జూలై 01 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరులోని భారత్ గ్యాస్ కార్యాలయం గోదాం ను బుధవారం జిల్లా సివిల్ సప్లై మేనేజర్ డి. హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీజీ ఎస్సీ ఎస్సీ లిమిటెడ్ భారత్ గ్యాస్ గోదాం, కార్యాలయం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డోర్ డెలివరీ చేయాలని, ఈ డోర్ డెలివరీ లను పారదర్శకంగా చేయాలనీ



ఆదేశించారు. అదేవిదంగా అక్కడే ఉన్న కొంత మంది కస్టమర్లను విచారణ చేయగా తమకు ఒక రోజు ముందుగానే వాట్సాప్ గ్రూపులలో గ్యాస్ వాహనం ఏఊరుకు, ఏ బజారుకు వస్తుందో ఆ డెలివరీ బాయ్ పేరు ఫోన్ నెంబర్ తో సమాచారం ఇస్తున్నారని చెప్పినట్లు తెలిపారు. అదేవిధంగా నిల్వ ఉండి సిలిండర్లు డెలివరీ చేసుకోవటం జరుగుతుందని ఏలాంటి ఇబ్బంది లేకుండా గతంలో కన్న ప్రస్తుతం చాలా సక్రమంగా పంపిణి చేయుచున్నారని తెలిపారు. గోదాం స్టాక్, రికార్డు ల మెయింటెనెన్స్ చాలా బాగా చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట భారత్ గ్యాస్ ఆఫీస్ ఇంచార్జి చిప్పలపల్లి యాదగిరి,కార్యాలయం సిబ్బంది యాకు, రామ్, ప్రభాకర్, గణేష్ ఉన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**